# పాకిస్తానీ అధికారులు విడుదల చేసిన వీడియో పై ప్రెస్ ప్రకటన

మార్చ్ 29, 2016

ఇరాన్ లో వ్యాపారం చేస్తూ, వివరణ లేని పరిస్థితులలో పాకిస్తాన్ కస్టడీ లో వున్న ఒక మాజీ భారత్ నావల్ ఆఫీసర్ పై పాకిస్తానీ అధికారులు విడుదల చేసిన వీడియో ను మేము చూసాము. ఆ వీడియోలోని వ్యక్తి నిజానికి ఏ ఆధారాలు లేని ప్రకటనలు చేశాడు. తను చేసిన ప్రకటనలు స్వచ్ఛందంగా చేసానని అతను చెప్పటం నమ్మకానికే సవాలుగా వుండటమే కాకుండా అతనికి శిక్షణ ఇచ్చారన్న విషయాన్ని కూడా సూచిస్తుంది. గమనించాల్సిన ఇంకొక విషయం ఏమిటంటే, అంతర్జాతీయ విధానం లో అంగీకరించిన విధంగా, మేము అభ్యర్ధించినప్పటికి, విదేశంలో నిర్బంధితుడిగా వున్న ఆ భారత నాగరికుడిని కలవటానికి మాకు కంసులర్ ఆక్సెస్ ఇవ్వబడలేదు. ఈ పరిస్థితులలో సహజంగానే మేము అతని సంక్షేమం పై ఆందోళన చెందుతున్నాము.

ఈ వ్యక్తి మా ఆజ్ఞలపై పాకిస్తాన్ లో తిరుగుబాటు కార్యక్రమాలు చేపడుతున్న ఆరోపణలను మేము నిర్ద్వందంగా తిరస్కరిస్తున్నాము. ఇరాన్ లో చట్టపరమైన వ్యాపారం చేస్తుండగా అతను వేధించబడ్డాడని మా విచారణలు తెలిపాయి. ఈ అంశాన్ని మేము మరింత విచారణ చేస్తాము, కానీ ప్రస్తుతం అతని ఉనికి పాకిస్తాన్ లో వుండటం అనేక ప్రశ్నలకు తావిస్తుంది, ఇరాన్ నుండి అతన్ని అపహరించిన సంభావ్యతతో సహా. ఈ విషయం అతన్ని కలవడానికి మాకు కంసులర్ ఆక్సెస్ ఇస్తే కానీ స్పష్టం కాదు మరియు మా అభ్యర్ధనకు త్వరగా జవాబు ఇవ్వమని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము.

న్యూ ఢిల్లీ
మార్చ్ 29, 2016